



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
నవంబరు 30, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




# చివరిరోజు నామినేషన్ల వెల్లువ

**శుభముహూర్తం ప్రభావంతో శనివారం భారీగా అభ్యర్థుల రద్దీ**

**రాత్రి వరకూ కొనసాగిన దాఖలు ప్రక్రియ..**

**మొదటి విడత ముగింపు, ఇవాళ నుంచి రెండో విడత**

**సర్పంచ్, వార్డు స్థానాలకు పదివేలల్లో నామినేషన్లు.. పరిశీలన, అప్పీలు-ఉపసంహరణకు షెడ్యూల్ సిద్ధం**



గ్రామ పంచాయతీ తొలి విడత ఎన్నికల నామినేషన్ల దాఖలు గడువు ముగిసిన శనివారం రాష్ట్ర వ్యాప్తంగా అపూర్వమైన స్పందన నమోదైంది. గత రెండు రోజులుగా ఆశించినంతగా నామినేషన్లు రాకపోయినా, చివరి రోజున అభ్యర్థుల రద్దీ ఒక్కసారిగా పెరిగింది. సాయంత్రం 5 గంటల వరకు క్యూలో నిలిచిన వారికి టోకెన్లు ఇచ్చినందున, పలు మండలాల్లో రాత్రి 8%-%9 గంటల వరకూ నామినేషన్ల స్వీకరణ కొనసాగింది. మంచిరోజు కావడం, మధ్యాహ్నం తర్వాత శుభముహూర్తం ఉండటం వలన పెద్ద సంఖ్యలో అభ్యర్థులు కార్యాలయాలకు చేరుకున్నారు. జిల్లా స్థాయిలో సమాచారం పూర్తిగా సమీకరించలేకపోవడంతో మొత్తం సంఖ్య అర్ధరాత్రి వరకూ స్పష్టంగా లభించలేదు. అయితే సర్పంచ్ పదవులకు 20 వేల కంటే ఎక్కువ, వార్డు సభ్య స్థానాలకు 50 వేలకుపైగా నామినేషన్లు చేరినట్లు తొలి అంచనాల ప్రకారం తెలుస్తోంది. డిసెంబర్ 11న జరగనున్న మొదటి దశలో 4,236 సర్పంచ్ పోస్టులు, 37,440 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఆదివారం నామినేషన్ల పరిశీలన చేపట్టడానికి అధికారులు సన్నద్ధమయ్యారు. తిరస్కరణలకు గురైన అభ్యర్థులు సోమవారం అప్పీలు చేసుకునే అవకాశం ఉంది. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 3 మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు విధించారు. ఇక రెండో విడత నామినేషన్ల స్వీకరణ ఇవాళ (ఆదివారం) నుంచి మూడు రోజులు కొనసాగుతుంది. ఈ దశలో 4,333 సర్పంచ్ స్థానాలు, 38,350 వార్డు సభ్య స్థానాలకు ఎన్నికలు జరిగేలా షెడ్యూల్ ఇప్పటికే ప్రకటించబడింది.

# జంపింగ్ పాలిటిక్స్‌తో కొంతకాలమే బాగుంటుంది

**యువజన కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్**

**యూత్ నాయకులు గ్రౌండ్‌లో పని చేస్తేనే గుర్తింపు ఉంటుందని సూచన**

**కాంగ్రెస్ పార్టీలో మంచి అవకాశాలు ఉంటాయని వ్యాఖ్య**

జంపింగ్ పాలిటిక్స్‌తో (ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి) కొంతకాలమే బాగుంటుందని, కానీ దీర్ఘకాలంలో రాజకీయాల్లో కొనసాగాలనుకుంటే అది సరైన మార్గం కాదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్‌లో ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్న చాలామంది నేతలు గతంలో ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్‌లలో పనిచేసినవారేనని ఆయన గుర్తు చేశారు. ఈ సంస్థలలో పని చేస్తే కాంగ్రెస్ పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన సూచించారు. శనివారం గాంధీ భవన్ ప్రాంగణంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, యూత్ నాయకులు క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే గుర్తింపు ఉంటుందని, గ్రామాలలో పనిచేస్తే ప్రజల నాడి తెలుస్తుందని అన్నారు. యూత్ కాంగ్రెస్‌లో పనిచేసిన నాయకులు కార్పొరేషన్ ఛైర్మన్‌లుగా, డీసీసీ అధ్యక్షులుగా ఎదిగారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే ఇలాంటి అవకాశాలు ఉంటాయని ఆయన అన్నారు. యూత్ కాంగ్రెస్‌కు గొప్ప భవిష్యత్తు ఉందని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ కూడా ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్‌లను ఎంతగానో అభిమానిస్తారని ఆయన తెలిపారు. యువతకు మరింత మంచి అవకాశాలు లభించాలని ఆయన ఆకాంక్షించారు. కష్టపడి పనిచేస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. యూత్ కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని, రాబోయే రోజుల్లో యువతకు ఉన్నత పదవులు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# బస్సు ప్రమాదాలపై ఎన్ హెచ్చార్సీ స్పందన.. రాష్ట్రాలకు కీలక ఆదేశాల జారీ

**నిబంధనలకు అనుగుణంగాలేని బస్సులను పక్కన పెట్టాలని ఆదేశం**

**వరుసగా జరుగుతున్న ప్రమాదాలతో ప్రజల్లో భయాందోళనలు**

**ప్రయాణికుల ఫిర్యాదులతో స్పందించిన మానవ హక్కుల కమిషన్**



దూరప్రాంతాలకు వెళ్లే స్లీపర్ బస్సుల విషయంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్ హెచ్చార్సీ) రాష్ట్రాలకు కీలక సూచనలు జారీ చేసింది. వరుస బస్సు ప్రమాదాల నేపథ్యంలో ప్రయాణికుల భద్రతపై మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. నిబంధనలకు విరుద్ధంగా బస్సులు నడుపుతున్న ట్రావెల్ ఏజెన్సీల పట్ల కఠినంగా వ్యవహరించాలని, రూల్స్ కు అనుగుణంగా లేని బస్సులను పక్కన పెట్టాలని మార్గదర్శకాలు జారీ చేసింది. ఇటీవల జరిగిన కర్నూలు బస్సు ప్రమాదంతో పాటు దేశవ్యాప్తంగా పలుచోట్ల రన్నింగ్ బస్సుల్లో మంటలు ఎగిసిపడి ప్రయాణికులు చనిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదాల నేపథ్యంలో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. పలువురు జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో తాజాగా మానవ హక్కుల కమిషన్ స్పందించింది. ప్రైవేటు బస్సుల్లో భద్రతపై జాతీయ రాష్ట్ర ప్రభుత్వాలకు కీలక సూచనలు చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్లీపర్ బస్సులను పక్కన పెట్టేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు మార్గదర్శకాలు జారీ చేసింది. దూరప్రాంతాలకు వెళ్లే స్లీపర్ బస్సుల్లో సగానికి పైగా ఏసీ బస్సులే. బస్సు లోపలి భాగం ఇరుకుగా ఉండడంతో ప్రమాదం జరిగినపుడు వెంటనే బయటపడే అవకాశం తక్కువ. బస్సుల కండిషన్ పై తనిఖీల విషయంలో ట్రావెల్స్ కంపెనీలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయి. నిబంధనల ప్రకారం ప్రతీ బస్సులోనూ అగ్ని ప్రమాదాలను నియంత్రించే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. కానీ ఇప్పుడు నడుస్తున్న బస్సుల్లో చాలావరకు ఇలాంటి వ్యవస్థ ఏదీ లేదు.




# తెలంగాణ ఆవిర్భావ పోరాటానికి అడ్డు కాంగ్రెస్సే

రాష్ట్ర ప్రయోజనాలను రక్షించే నేత ఒక్కరైనా కనిపించడం లేదని ఆయన అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం కాపాడటానికి బీఆర్ఎస్ మళ్లీ పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని కాంగ్రెస్ వృథా చేసిందని, త్వరలో గులాబీ జెండా తిరిగి అధికారంలో నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ తల్లి ప్రతిష్ఠను నిలబెట్టడం తమ పార్టీ బాధ్యత అని చెప్పారు. దీక్షా దివస్ సందర్భంగా కేసీఆర్ చేపట్టిన చారిత్రాత్మక దీక్షకు సంబంధించిన అరుదైన ఫొటోలను ప్రదర్శించారు. ఉద్యమం నుంచి రాష్ట్ర ఆవిర్భావం వరకు జరిగిన కీలక ఘట్టాలను ఈ ఎగ్జిబిషన్‌లో చూపించారు. అమరుల స్తూపం వద్ద నివాళులు అర్పించిన అనంతరం కేసీఆర్ ఉద్యమ చరిత్రపై తయారు చేసిన డాక్యుమెంటరీని కేటీఆర్ విడుదల చేశారు.

## భవిష్యత్ విద్యుత్ అవసరాలే కొత్త ప్రాజెక్టుల లక్ష్యం

భట్టి వెల్లడించారు. 2025-26లోనే 7,163 మెగావాట్ల లోటు ఉంటుందని, 2034-35 నాటికి ఇది 60-85 వేల మెగావాట్ల వరకు పెరిగే అవకాశముందని తెలిపారు. డేటా సెంటర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, సాగునీటి అవసరాలు పెరిగే కొద్దీ డిమాండ్ మరింత ఉద్ధృతమవుతుందని చెప్పారు. సౌర, పవన, స్టోరేజ్ రంగాల్లో గత ప్రభుత్వంలో సమగ్ర ప్రణాళికలు లేకపోవడంతో రాష్ట్రం వెనుకబడిందని విమర్శించారు. సంప్రదాయేతర విద్యుత్‌లో ఉన్న లోటు 2035 నాటికి ఐదున్నర లక్షల యూనిట్లకు చేరవచ్చని తెలిపారు. అలాగే, "థర్మల్ ఉత్పత్తిని పెంచకపోతే గ్రిడ్ స్థిరత్వం దెబ్బతింటుంది. ఒకసారి గ్రిడ్ కుప్పకూలితే రోజుకి రూ.1,500-2,000 కోట్ల నష్టం తప్పదు" అని హెచ్చరించారు. రామగుండం కొత్త యూనిట్, మక్తల్ వద్ద ప్రతిపాదిత ప్లాంట్లపై ప్రభుత్వం ఇప్పటికే ఆలోచనలు ప్రారంభించిందని భట్టి తెలిపారు. థర్మల్ యూనిట్ల కోసం గ్లోబల్ టెండర్లు పిలిచి అత్యల్ప ధరల్లోనే పనులు అప్పగిస్తామని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శి నవీన్ మిత్తల్, జెన్‌కో ఎండీ హరీశ్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్, విద్యుత్ సంస్థల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## విద్యుత్ గణాంకాల్లో గందరగోళం

ఇదే మొదటిసారి కాదని ఎద్దేవా చేశారు. 2023లో సోలార్ ఇన్‌స్టాల్డ్ కెపాసిటీని శ్వేతపత్రంలో 6,123 మెగావాట్లుగా చూపించారు. అయితే డిప్యూటీ సీఎం పీపీపీటీలో 2025 నాటికి అది 5,415 మెగావాట్లుగా తగ్గిపోయిందని పేర్కొన్నారు. "ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ తగ్గిపోవడం సాధ్యమేనా? గణాంకాలు రూపొందించినవారు ఒక దానితో మరొకటి సరిపోల్చి చూశారా?" అంటూ ఆయన ప్రశ్నించారు. అలాగే, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ పేజీల్లో కూడా 26,212 మెగావాట్ల ప్రస్తుత కెపాసిటీ, 2029%-%30 లక్ష్యంగా 49,104 మెగావాట్లు చూపుతున్నా, కేబినెట్ తాజా నిర్ణయాలు మాత్రం పాలసీకి విరుద్ధంగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. 2030 నాటికి 20,000 మెగావాట్ల పునరుత్పాదక శక్తి ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం, మరోవైపు 2,400 మెగావాట్ల థర్మల్ యూనిట్ల నిర్మాణాన్ని అత్యవసరంగా ప్రకటించడం సందేహాస్పదమని హరీశ్రావు వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టులపై రూ.50,000 కోట్ల వ్యయం అంచనా. ఇందులో 30-40% కమీషన్లే ఉద్దేశమా?" అని కూడా ఆరోపించారు. మక్తల్‌లో ప్రతిపాదించిన థర్మల్ యూనిట్‌పై మంత్రి శ్రీధర్‌బాబు ఒక్కోసారి ఒక్కో రకం వివరణ ఇస్తున్నారని, రామగుండం ఖర్చులపై కూడా కేబినెట్‌లో చెప్పినది - ఇప్పుడు చెబుతున్నది పరస్పర విరుద్ధమని అన్నారు. మెగావాట్‌కు రూ.14 కోట్లు ఖర్చు అవుతుందని ముందుగా చెప్పి, ఇప్పుడు "డీపీఆర్ ఇంకా కాలేదు" అని వెనక్కి తగ్గడం బాధ్యతా రాహిత్యమని విమర్శించారు. "అధికారులు ఇచ్చిన వివరాలను చదవడమే తప్ప, వాటిని పరిశీలించి ప్రజలకు సరైన సమాచారం ఇవ్వాలనే బాధ్యత మంత్రుల్లో కనిపించడం లేదు" అని అన్నారు. మహిళా సంఘాలకు 1,000 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు అప్పగిస్తామన్న ప్రకటనలపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.



# అధిష్ఠానం మాటే మా నిర్ణయం

**::: సిద్ధరామయ్య-డీకే ఐక్య ప్రకటన**

**సీఎం, డిప్యూటీ సిఎం భేటీతో నాయకత్వ వివాదానికి ముగింపు సంకేతాలు**

**హైకమాండ్ నిర్ణయానికి ఇద్దరూ కట్టుబడి ఉంటామని స్పష్టీకరణ**

**వచ్చే ఎన్నికల వ్యూహంపై ప్రధాన చర్చ**

**బీజేపీ-జేడీఎస్ ఆరోపణలు రాజకీయ ప్రజ్ఞాపూర్వకమని విమర్శ**

బెంగళూరు : బెంగళూరులో నెలకొన్న రాజకీయ వేడి నేపథ్యంలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య మరియు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అల్పాహార భేటీ అనంతరం ఒకే తీరు ప్రదర్శించారు. నాయకత్వ మార్పు చర్చను శాంతపరిచే ప్రయత్నంగా ఇద్దరు నేతలు కలిసి మీడియా ఎదుట నిలిచి, అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా దానికే తాము కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. సీఎం అధికారిక నివాసం కావేరిలో జరిగిన ఈ భేటీతో నెల రోజులుగా కొనసాగుతున్న సందిగ్ధతకు తెరపడుతుందని ఇద్దరూ సూచించారు. "మా ఇద్దరి మధ్య విభేదాలు లేవు, గతంలో కలిసి పనిచేశాం, ఇకముందూ అలాగే ముందుకు సాగుతాం," అని సిద్ధరామయ్య తెలిపారు. భవిష్యత్ ఎన్నికలపై, ప్రభుత్వ కార్యక్రమాల అమలు, ప్రతిపక్షాలను ఎదుర్కొనే వ్యూహాలపై ముఖ్యమైన చర్చ జరిగినట్లు ఆయన వివరించారు. "అవిశ్వాస తీర్మానం గురించి కథనాలు వినిపిస్తున్నాయి. కానీ మా బలం 140. ప్రతిపక్షాలు కలిసినా సంఖ్య అంతకుమించి రాదు. అందువల్ల ఆ అంశం నిలదొక్కుకోదు," అని అన్నారు. డీకే శివకుమార్ కూడా సిఎం చేసిన ప్రతి వ్యాఖ్యకు మద్దతు ప్రకటించారు. "నాయకత్వంపై అధిష్ఠానం ఏ నిర్ణయించినా అదే అమలు. పార్టీ పెద్దలు సూచించినంతవరకు నేను వేచి ఉన్నాను. ఇంకా ఎప్పుడైనా వెళ్లమంటే వెళ్తాను," అని ఆయన స్పష్టం చేశారు. అంతేకాక, మున్ముందు సీఎం సిద్ధరామయ్య కూడా తన నివాసానికి భోజనానికి వస్తారని తెలిపారు. వర్గ రాజకీయాలపై వచ్చిన వ్యాఖ్యలను ఖండిస్తూ, "మా ఇద్దరి మధ్య విభేదాల్లేవు. మేం కాంగ్రెస్ వర్గం ు అంతే. క్రమశిక్షణ మా పార్టీ బలం," అని డీకే అన్నారు. హైకమాండ్ సూచనలతో జరిగిన ఈ భేటీలో గత ఒప్పందం, నాయకత్వ మార్పు సమయం, మంత్రివర్గ విస్తరణ వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో, ఢిల్లీలో కూడా కాంగ్రెస్ అగ్రనేతల సంప్రదింపులు కొనసాగుతున్నాయి. ఖర్గే-రాహుల్ చర్చల అనంతరం, ఆదివారం సోనియా గాంధీ సమక్షంలో తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాలు సూచిస్తున్నాయి.



## మౌలిక వసతుల కల్పన కు సహకరించాలని జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే ని కోరిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కొరకు శనివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే ఐ.ఏ.ఎస్ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు.అనంతరం జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం, ఖజాగుడ కుమ్మరి బస్తీ,నానక్ రామ్ గుడా , కేశవ నగర్,నేతాజీ నగర్,నల్లగండ్ల హుడా కాలనీలలో సీసీ రోడ్లు దెబ్బ తినడం వల్ల చిన్న పాటి వర్షానికి గుంతలలో నీరు నిలిచి స్థానిక ప్రజలు రాకపోకలకు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని తక్షణమే నూతన రోడ్లు వేయించాలని అలాగే గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని జనాభా దృశ్య రోడ్డు వెడల్పు కూడా చేయవలసిన అవసరం ఉందని కార్పొరేటర్ జోనల్ కమిషనర్ ని కోరడం జరిగింది.గచ్చిబౌలి డివిజన్ విస్తారమైన ప్రాంతం కాబట్టి, ఇక్కడ అన్ని రాష్ట్రాల ప్రజలు నివసిస్తారని, స్థానికుల మౌలిక వసతుల కోసం తగిన నిధులు మంజూరు చేయవలసిందిగా కార్పొరేటర్ జోనల్ కమిషనర్ కి కోరడం జరిగింది. దీనికి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే సానుకూలంగా స్పందించి ప్రస్తావించిన పనులపై తక్షణమే అంచనా వేసి తగిన నిధుల మంజూరు కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ మాజీ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు రాజు, శ్రీను, గోవిందా తదితరులు పాల్గొన్నారు.



## మాతృమండలి ఆధ్వర్యంలో మహిళా సప్తశక్తి సంఘం కార్యక్రమం

### - ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జ్, కోర్ట్ శ్రీదేవి

కల్వకుర్తి నవంబర్ 29 వార్త మిర్రర్ ప్రతినిధి:– కల్వకుర్తి శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలో శనివారం మాతృమండలి ఆధ్వర్యంలో మహిళా సప్తశక్తి సంఘం కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి సీనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ శ్రీదేవి హాజరై మహిళలు పిల్లల పెంపకంలో పాటించవలసిన ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తలుగా నిర్మల మాతాజీ కుటుంబ ప్రబోధన్ పై ప్రసంగించి, కుటుంబంలో మహిళల పాత్ర, కుటుంబ సభ్యులు కలిసి భోజనం చేయడం వంటి సంస్కార విలువల గురించి వివరించారు. రాధిక నారీ శక్తి యొక్క యోగదానం గురించి మాట్లాడుతూ...పురాతన కాలంలో మహిళలు రాణులుగా రాజ్యపాలనలో ఏ విధంగా ముఖ్య పాత్ర పోషించారో వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ సేవకుల రాజు గారు, ఆచార్యులు, మాతాజీలు మరియు ప్రబోధ కారిణి సభ్యులు పాల్గొన్నారు.



## అలరించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమలు....

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో నీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శనివారం బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి కుమారి శ్రీలేఖన తన ప్రదర్శనలో భక్తరామదాసు కీర్తన, అన్నమాచార్య కీర్తన, అంబ శాంభవి, రారా రాజీవ్ లోచన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో శ్రీమతి జ్యోతి రెడ్డి, జ్యోతి కళాక్షేత్రం శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో శ్లోకామాల, గణపతి, రాజశ్రీశబ్దం, బృందావన తిల్లాన, మండూకాశబ్దం, దశావతార శబ్దం, తారంగం అంశాలను తారస రెడ్డి, అదితిరి ,అక్షర, హర్షిత, తనుశ్రీ, యువశ్రీ, సర్వాణి, హాదేవి, దేవాంశ, మాన్విత, మిథున, తన్మయీ, జెస్విత, తార, చిన్మయి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 160 వ వారం అన్నదానం

చందానగర్ వార్త మిర్రర్ : హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పథంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు స్థానిక ప్రజలు అన్నారు. ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 160వ వారం అన్న ప్రసాదం స్థానికుల తో కలిసి కొండ విజయ్ కుమార్ వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుందాని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ తో పాటు సభ్యులను అభినందించారు...ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్‌లో ఘనంగా దీక్ష దివాస్

### - మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

కల్వకుర్తి కడ్తాల్ నవంబర్ 29 వార్త మిర్రర్ ప్రతినిధి:– కడ్తాల్ మండలలో దీక్ష దివాస్ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర సాధన దశ, దిశను మార్చిన అపురూప ఘట్టం దీక్షా దివస్ తెలంగాణ వచ్చిందో.. కేసీఆర్ సచ్చుడో’, ‘కేసీఆర్ శవయాత్రో.. తెలంగాణ జైత్రయాత్రో’ అని ప్రకటించి ఆమరణ నిరాహారదీక్ష కోసం సిద్దిపేటకు బయలుదేరి సరిగ్గా నేటికి 16 ఏండ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా బి అర్ ఎస్ శ్రేణులు దీక్ష దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కడ్తాల్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్ష దివాస్ కార్యక్రమానికి కడ్తాల్ మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ పాల్గొని కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరులయ్యారని వారి ప్రాణ త్యాగానికి ప్రతిఫలం తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ పార్టీ, అనుభవం లేని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో



జరుగుతున్న అరాచకాలను ప్రజలు గమనిస్తూ ఉన్నారని ప్రస్తుతం జరగబోతున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ డైరెక్టర్ సేవ్య నాయక్ నాయకులు లాయక్ అలీ నరసింహ అశోక్ రామచంద్రయ్య మహేష్ పాండు నాయక్ దాసు యాదయ్య నాగర్జున్ కృష్ణ జంగయ్య రాజు శ్రీకాంత్ సురేష్ సత్యం రవి వెంకటేష్ జగన్ శేఖర్ కుమార్ అంజి కుమార్ మల్లేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరావు కృష్ణారావు





కొండాపూర్ వార్త మిర్రర్ : కొండాపూర్ 104 డివిజన్ హఫీజ్ పేట్ ప్రేమనగర్ బి .బ్లాక్ లో అల్లావుద్దీన్ పటేల్ ఆధ్వరంలో ఏర్పాటుచేసిన బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరావు కృష్ణారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ అనే పేరు చెప్పుకుంటున్నామంటే దానికి బి ఆర్ ఎస్ పార్టీ కెసిఆర్ గారి వాళ్ళనే సాధ్యమైందని తెలంగాణ ప్రజలు గుర్తుంచుకోవాలని అన్నారు. ఎమ్మెల్యే గాంధీ ఏ పార్టీలో ఉన్నాడో తనకే తెలియట్లేదని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్. మాజీ మంత్రి కేటీఆర్ కోట్ల రూపాయల నిధులు శేరిలింగంపల్లి నియోజకవర్గానికి ఇచ్చారని. ఎమ్మెల్యే గాంధీ కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లినప్పటి నుండి ఎన్ని కోట్ల నిధులు తెచ్చారు ప్రజల సమక్షంలో చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ కోసం ప్రజల కోసం పనిచేసేవారికి కార్పొరేటర్ ఎన్నికలలో మరియు ఎమ్మెల్యే ఎన్నికలలో అవకాశాలు ఇప్పించే బాధ్యత నాదని ఎమ్మెల్యే మాధవరావు కృష్ణ రావు హామీ ఇచ్చారు . ఎమ్మెల్యే గాంధీ పై వ్యతిరేకతతో కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్లు తిరిగిరావాలని కృష్ణారావు కోరారు. మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి చెప్పినట్టు జై తెలంగాణ అనే పదం ఎమ్మెల్యే గాంధీ నోటు వెంట రాలేదని. దానికి సాక్ష్యం మాజీ కార్పొరేటర్ సాయిబాబా అని చెప్పడం ఎంత ఆశ్చర్యంగా ఉందని . మన తెలంగాణలో ఎమ్మెల్యేగా ఉండడం ఇంకా మనం ఉండనిస్తున్నామంటే ప్రాంతీయ విభేదాలు లేకుండా. స్నేహభావంతో కలిసి ఉండాలని కెసిఆర్ ఆలోచన అని ఈ సందర్భంగా తెలిపారు . మా కార్యకర్తలను పోలీసు వారు ఇబ్బంది పెడుతు కేసులు బనాయిస్తున్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదు మా కార్యకర్తలను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని పోలీసు వారికి సూటిగా చెప్పారు . అల్లావుద్దీన్ పటేల్ మాట్లాడుతూ.. కొండాపూర్ డివిజన్లో ఏ సమస్య వచ్చినా ప్రజలతోపాటు ఉంటూ వారి సమస్య పరిష్కరిస్తానని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పార్టీ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ సాయిబాబా. మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి. కంటెస్టెండ్ కార్పొరేటర్ రవి యాదవ్. సీనియర్ నాయకులు రంగారావు. వాల హరీష్ రావు. గంగారం సంగారెడ్డి , బాబు మోహన్ మల్లేష్. శ్రీనివాస్ గౌడ్. చందానగర్ శ్రీకాంత్ . మహిళ నాయకురాలు రోజా.డివిజన్ సీనియర్ నాయకులు సంతోష్. బాలరాజ్. లక్ష్మణ్ . మహేందర్. రాజశేఖర్ యాదగిరి. శ్రీను నాయుడు పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# సుస్వరంగా నాస్వరమ్ వారి అన్నమ స్వరార్చన...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :డా. శోభా రాజు ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్నమ స్వరార్చన కార్యక్రమంలో ఈ శనివారం “నాస్వరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ లెర్నింగ్ మ్యూజిక్” గురువు “శ్రీ బి. రవి గణేష్” , వారి శిష్యులు “సిరిస్పందన, జాహ్నవి, తేజస్, సాన్వి, మధుమిత, ఆధ్య, గీతిక, నాగ లలిత, మనిదీప్, కార్తిక, తన్వి, ధన్విక, మోక్ష, కీర్తన, భావనశ్రీ తదితరులతో కలిసి సుస్వరంగా, భక్తితో స్వరార్చన చేశారు.తొలుత విష్ణు సహస్రనామ స్తోత్రం, లక్ష్మీ అష్టోత్తర శతనామ స్తోత్రం, అన్నమయ్య అష్టోత్తరం, గురు స్తుతితో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం శిష్యులు తమ మధుర స్వరాలతో“గోవింద గోవింద యని కొలువరే, అన్ని మంత్రములు ఇందె, గోవిందాశ్రిత గోకుల బృందా, తిరు వీధుల మెరసి, చక్కని తల్లికి చాంగు భళా” అనే బహుళ ప్రాచుర్యం పొందిన అన్నమయ్య సంకీర్తనలను సుస్వరూపంగా ఆలపించి భక్తులను శ్రావ్యానుభూతిలో ముంచెత్తారు.దాదాపు గంటపాటు సాగిన ఈ అన్నమ స్వరార్చనలో పదిహేనుకిపైగా శిష్యులు పాల్గొని, తమ స్వర నైపుణ్యంతో భక్తుల మనసులను గెలుచుకున్నారు.అనంతరం గురువు కి, పాల్గొన్న శిష్యులకి, వాయిద్య సహకారం అందించిన కళాకారులకు, అన్నమాచార్య భావనా వాహిని పక్షాన సంస్థ మేనేజింగ్ ట్రస్టీ డా. నందకుమార్ , సంస్థ వ్యవస్థాపకులు డా. శోభా రాజు జ్ఞాపికలను అందజేస్తూ సత్కరించారు.చివరిగా, శ్రీ స్వర సిద్ధి వెంకటేశ్వర స్వామి వారికి అంగనలీరే మంగళహారతులు సమర్పించి, విచ్చేసిన భక్తులందరికీ ప్రసాద వితరణ చేశారు.



# సత్తయ్య మృతి బాధాకరం

### దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్,

దేవరకొండ నవంబర్ 29 వార్త మిర్రర్ దేవరకొండ మండల పరిధిలోని తాటికొల్ గ్రామానికి చెందిన హనుమంతు సత్తయ్య మృతి బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు,శనివారం హనుమంతు సత్తయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని తాటికొల్ లో ఆయన స్వగృహానికి ఎమ్మెల్యే చేరుకొని ఆయన భౌతిక గాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ సత్తయ్య కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు, కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో–ఆర్డినేటర్ ఎం ఏ సిరాజ్ ఖాన్, మాజీ జెడ్పిటిసి మారుపాక అరుణ సురేష్ గౌడ్, తిప్పర్తి రుప్మా రెడ్డి, హనుమంతు వెంకటేష్ గౌడ్, ఆవిరినేని గోపాలరావు, వైయస్ కరుణాకర్, చలమల విజయ్, జూలూరు రేణు గౌడ్, హనుమంతు సైదులు,జాజుల వెంకటయ్య, జూలూరు అంజి, తదితరులు పాల్గొన్నారు,





## మల్లన్న పట్నాలు పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 29

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం సింగరావుపేట గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు బర్క%శీ% మల్లేశం స్వగృహం లో మల్లన్న పట్నాలు కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ని శాలువాతో స్తానిక నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రాము, రవి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అల్లీపూర్‌లో వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించిన పొలాస శాస్త్రవేత్తలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 29 : ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలాయం పొలాస పరిశోధన స్థానం దత్తత గ్రామమైన జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ లో శనివారం రోజున మొక్కజొన్న, పసుపు, పల్లి పంట పొలాలను పొలాస శాస్రవేత్తలు డా. పి. స్పందన, వై.స్వాతి, శ్రీలక్ష్మి సందర్శించారు. మొక్కజొన్న లో కత్తెర పురుగు ఉధృతిని గమనించి క్లోరంత్రానిలిప్రోల్ 0.3 మీ. లి లేదా ఇమామేక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా ల మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని అదేవిధంగా పసుపులో ఆకుమాడు తెగులకు ప్రొపికొనాజోలు 1 మీ. లి లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలనీ సూచించారు. ఈ క్షేత్ర సందర్శనలో ఏ. ఇ. ఓ సతీష్, రైతులు కొల్లూరి నర్సయ్య, భూమయ్య, నరేష్ రైతులు పాల్గొన్నారు.

## నల్గొండ జిల్లా ఈసీ మెంబర్‌గా జుట్టు సతీష్ నియామకం



దేవరకొండ నవంబర్ 29 వార్త మిర్రర్ :

బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ)లో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. జిల్లా శాఖ ఆధ్వర్యంలో గుండ్లపల్లి మండలం, వావిల్‌కోల్ గ్రామానికి చెందిన యువకుడు జుట్టు సతీష్ ని పార్టీ కార్యవర్గం (ఈసీ) మెంబర్‌గా నియమించినట్టుగా ప్రకటించారు. పార్టీ సిద్ధాంతాలు, బహుజన ఆశయాల పట్ల నిబద్ధతతో ఉన్న సతీష్‌గారు చిన్న వయసులోనే పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనడం పట్ల పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బహుజన యుద్ధంలో యువ నాయకుడు అడుగుపెట్టడంపై గ్రామస్తులు మరియు మద్దతుదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, పార్టీ జిల్లా అధ్యక్షులు (లేదా సంబంధిత నాయకులు) మాట్లాడుతూ, "జుట్టు సతీష్ నియామకం పార్టీకి కొత్త ఉత్తేజాన్నిస్తుంది. ఆయన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేస్తారని, బహుజనుల హక్కులు, సమానత్వం కోసం కృషి చేస్తారని ఆశిస్తున్నాము. ఆయన నియామకం యువతకు ఆదర్శంగా నిలవాలి" అని పేర్కొన్నారు. నల్గొండ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి, బహుజన వర్గాల సమస్యలను పరిష్కరించడానికి సతీష్ కృషి చేయాలని ఆకాంక్షించారు..

## రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన కుమ్మరి పల్లి పాఠశాల ఉపాధ్యాయుడు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 29

జగిత్యాల లోని పురాతన ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రాయికల్ మండలంలోని కుమ్మరిపల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కడకుంట్ల అభయ్ రాజ్ తక్కువ ఖర్చుతో, ఖర్చు లేని బోధనోపకరణాలను రూపొందించి ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉపాధ్యాయ విభాగంలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపిక కావడం జరిగింది. అభయ్ రాజ్ జిల్లా విద్యాశాఖాధికారి రాము చేతుల మీదుగా ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు కాపు శ్రీనివాస్, పీఆర్ టీయూ జిల్లా అధ్యక్షుడు ఆనందరావు, ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి , రాష్ట్ర బాధ్యులు పొన్నం రమేష్, మండల అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, తదితరులు అభినందించారు.





## లాలాపేట్ లో శివ కుమార్ కన్నె స్వామి నివాసంలో కన్నుల పండువగా అయ్యప్ప స్వామి పడిపూజ

### హాజరైన వందలాది అయ్యప్ప భక్తులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 29 : లాలా పేట్ హౌసింగ్ బోర్డు కాలనీ లోని అర్బన్ ట్రీ అపార్ట్మెంట్ లో శివ కుమార్ కన్నె స్వామి నివాసంలో గణపతి పూజ, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పూజ, అయ్యప్ప స్వామికి అభిషేకం, మహా పడిపూజ కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు. రమేష్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పడిపూజ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భజనలు చేస్తూ, అయ్యప్ప కీర్తనలతో పాడుతూ అయ్యప్పలు తన్మయత్వం పొందారు. గణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అయ్యప్పలకు చేసిన పూల అలంకరణ ఎంతో ఆకట్టుకుంది. అయ్యప్ప నామస్మరణతోఆ ప్రాంతమం తామారు మ్రోగింది. ఈ పూజలో సికింద్రాబాద్ఎమ్మెల్యే పద్మారావు తనయుడు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడురామేశ్వర రావు, శివకుమార్‌కుటుంబ సభ్యులుగాయత్రి, తరుణిక, దియాశ్రీ, గురు స్వాములు శ్రీను, గణేష్, నాగయ్య, రవి సింగం, శ్రీను మామ, బీరప్ప, దత్తు, శ్రీహరి తో పాటు పెద్ద ఎత్తున అయ్యప్ప భక్తులు కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులు పాల్గొని తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదం స్వీకరించారు.



## చరిత్రలో మలుపు తిరిగిన రోజు - దీక్షా దివస్

### -మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారులి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 29 :

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్షా దివస్ వేడుకలు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగాలు చేసిన వారిని స్మరించుకుంటూ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఇట్టి కార్యక్రమానికి మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతు తెలంగాణ సాధనకు మలుపుతిప్పిన రోజు కేసీఆర్ చారిత్రక దీక్ష అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను నెరవేర్చేందుకు స్వరాష్ట్రం కోసం సమర శంఖం పూరించిన నాయకుడిగా కేసీఆర్ స్వర్ణ అక్షరాలతో నిలిచే మహానేత అని అభివర్ణించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ భువనగిరి కాంటెస్టెడ్ ఎంపీ క్యామ మల్లేష్ ఉద్యమకారులు తదితర నాయకులు పాల్గొన్నారు రంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు, టిఆర్ఎస్వి కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆస్ట్రేలియన్ పౌరుల ని ఛేదించే, అంతర్జాతీయ ఫేక్ కాల్ సెంటర్

### నిర్వహిస్తున్న వ్యక్తులు అరెస్ట్

### సైబర్ క్రైమ్ పోలీసులతో పాటు సైబరాబాద్ ఎస్ ఓ టి బాలానగర్ బృందం



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :సైబరాబాద్ కమిషనరేట్‌లోని సైబర్ క్రైమ్ పోలీసుల సహకారంతో బాలానగర్ స్పెషల్ ఆపరేషన్స్ టీమ్, మాదాపూర్ పీఎస్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ, మాదాపూర్‌లో అంతర్జాతీయ ఫేక్ కాల్ సెంటర్‌ను నిర్వహిస్తున్న తొమ్మిది మంది (09) వ్యక్తులను పట్టుకున్నారు. కీలక నిందితులు ప్రవీణ్, ప్రకాష్‌లు కోల్‌కతాకు చెందిన వ్యక్తులను కాల్ సెంటర్‌లో పని చేసేందుకు నిశ్చితార్థం చేసుకున్నట్లు విచారణలో తేలింది. ఆస్ట్రేలియన్ పౌరులకు కాల్స్ చేసి మోసగాళ్లు వారి బ్యాంకు ఖాతాల నుండి ఆస్ట్రేలియాలో నివసిస్తున్న భారతీయ పౌరులకు చెందిన వివిధ ఆస్ట్రేలియన్ ఖాతాలకు పెద్ద మొత్తంలో డబ్బును బదిలీ చేయడంతో మోసగాళ్లతో ఆపరేషన్ అధునాతనమైనది. ఈ అక్రమంగా సంపాదించిన నిధులు హవాలా ఛానెల్‌లు, క్రిప్టోకరెన్సీ లావాదేవీలు మరియు ఇతర రహస్య మార్గాలతో సహా బహుళ పద్ధతులను ఉపయోగించి భారతదేశానికి మళ్లించబడ్డాయి. రెండేళ్ల వ్యవధిలో మోసగాళ్లు విజయవంతంగా కూడబెట్టి రూ. అనుమానం లేని బాధితుల నుండి 8–10 కోట్లు, ప్రధానంగా ఆస్ట్రేలియా పౌరులను లక్ష్యంగా చేసుకుంది. ప్రధాన నిందితులు ఖమ్మం జిల్లాకు చెందినవారు మరియు బంధువులు, రైడ్జ్ ఐటీ సొల్యూషన్స్ పేరుతో అంతర్జాతీయ నకిలీ కాల్ సెంటర్‌ను 2024లో స్థాపించారు. వారు ఏడుగురి (07) మందిని కోల్‌కతా నుండి హైదరాబాద్‌కు తీసుకువచ్చి, మాదాపూర్‌లో ఉంచి, ఆస్ట్రేలియన్ పౌరులకు మోసపూరిత కాల్‌లు చేయడానికి శిక్షణ ఇచ్చారు. నిందితులు ఆస్ట్రేలియాలో చదువుతున్న భారతీయ విద్యార్థుల నుంచి బ్యాంకు ఖాతాలను సేకరించి, విదేశాల్లోని బాధితుల నుంచి అక్రమంగా పొందిన నిధులను ఈ ఖాతాలను ఉపయోగించుకుంటున్నారు. నిందితులు గణేష్ మరియు కేశవ్, ఖమ్మం జిల్లాకు చెందిన మరియు ప్రవీణ్ పొరుగు గ్రామ నివాసితులు, రోజువారీ కార్యాలయ కార్యకలాపాలను నిర్వహించేవారు మరియు మాదాపూర్‌లో కోల్‌కతా ఉద్యోగుల బస మరియు కదలికను సులభతరం చేశారు. విచారణలో ప్రవీణ్ మరియు అతని బృందం ఇంకా గుర్తించబడని మరొక సమూహం నుండి "లీడ్లు" అందుకున్న ఒక సమన్వయ అంతర్జాతీయ సైబర్–మోసం బహిర్గతమైంది. ఈ సమూహం ఆస్ట్రేలియన్ పౌరులకు నకిలీ పాప్–అప్‌లు/ఇమెయిల్‌లను పంపింది, వారి కంప్యూటర్ రాజీపడిందని తప్పుగా పేర్కొంది. పాప్–అప్‌లో "కస్టమర్ కేర్" ఫోన్ నంబర్ ఉంది. బాధితురాలు ఆ నంబర్‌కు కాల్ చేయగా, ఎక్స్–లైట్ అప్లికేషన్ ద్వారా నేరుగా మాదాపూర్‌లోని నిందితులు నిర్వహిస్తున్న నకిలీ కాల్ సెంటర్‌కు కాల్ వచ్చింది. నిందితుడు చేసే విధానం1. ఏ ని డెస్క్ అప్లికేషన్‌ని ఉపయోగించి వారి కంప్యూటర్‌లకు రిమోట్ యాక్సెస్‌ను అనుమతించమని బాధితులను ఒప్పించారు. 2. బాధితుల ఆన్‌లైన్ బ్యాంకింగ్ ఖాతాలకు యాక్సెస్ పొందింది. 3.ఆస్ట్రేలియాలో నివసిస్తున్న భారతీయులకు చెందిన ఆస్ట్రేలియన్ బ్యాంకు ఖాతాలకు అక్రమంగా పెద్ద మొత్తంలో నగదు బదిలీ చేసింది. తర్వాత హవాలా, క్రిప్టోకరెన్సీ మరియు ఇతర రహస్య మార్గాల ద్వారా నిధులను భారతదేశానికి మళ్లించారు. ఈ దాడిలో నిందితుడి కార్యాలయ మొబైల్ ఫోన్‌లో భద్రపరిచిన 45 ఆస్ట్రేలియన్ బ్యాంక్ ఖాతాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గత రెండేళ్లుగా ప్రవీణ్ మరియు అతని బృందం వందలాది ఆస్ట్రేలియన్ బ్యాంక్ ఖాతాలను మోసపూరితంగా సంపాదించి, దుర్వినియోగం చేసినట్లు బలంగా అనుమానిస్తున్నారు. వైవీఎస్ సుధీంద్ర, డీసీపీ, ఎస్బీ అండ్ ఐ/సీ సైబర్ క్రైమ్స్, సైబరాబాద్, పి.శోభన్ కుమార్, డీసీపీ ఎస్ఓటీ, మాదాపూర్, సైబరాబాద్, ఎ. విశ్వ ప్రసాద్, అడిల్ డీసీపీ ఎస్ఓటీ మేడ్చల్, సైబరాబాద్ పర్యవేక్షణలో ఈ బృందాలు పనిచేశాయి. నిందితులను పట్టుకోవడంలో శివకుమార్, ఇన్స్పే, ఎస్ఓటీ బాలానగర్ టీమ్, శివప్రసాద్, పోలీస్ ఇన్స్పే, సైబర్ క్రైమ్స్ టీమ్ తీవ్రంగా శ్రమించారు. ఎన్ఆర్ఐ తల్లిదండ్రులు మరియు విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మరియు వారి అంతర్జాతీయ బ్యాంకు ఖాతాలను ఎవరైనా వ్యక్తులు లేదా ఏజెన్సీలతో విక్రయించడం లేదా పంచుకోవడం మానుకోవాలని సైబరాబాద్ పోలీసులు సూచిస్తున్నారు. ఇటువంటి కార్యకలాపాలు చట్టవిరుద్ధం మరియు తీవ్రమైన చట్టపరమైన పరిణామాలకు దారితీయవచ్చు, ఎందుకంటే ఈ ఖాతాలు తరచుగా సైబర్ మోసం, మనీలాండరింగ్ మరియు ఇతర నేర కార్యకలాపాలకు దుర్వినియోగం చేయబడతాయి. సైబర్ మోసాలు, అనుమానాస్పద ఆర్థిక కార్యకలాపాలు, నకిలీ కాల్ సెంటర్లు లేదా ఆన్‌లైన్ స్కామ్‌లకు సంబంధించిన ఏదైనా సమాచారాన్ని డయల్ 1930 లేదా సైబరాబాద్ వాట్సాప్ నంబర్ 9490617444 ద్వారా పోలీసులకు తెలియజేయాలని పౌరులను అభ్యర్థించారు. వారి గుర్తింపు ఖచ్చితంగా గోప్యంగా ఉంచబడుతుంది.

# ఘనంగా దేప జగత్ రెడ్డి-సునీత ఉద్యోగ విరమణ అభినందన సభ

### సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

### విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

### ఎమ్మెల్యే బాలు నాయక్





దేవరకొండ నవంబర్ 29 వార్త మిర్రర్ :సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. శనివారం నాడు దేవరకొండ పట్టణంలోని పీపీఆర్ ఫంక్షన్ హాల్‌లోదేవరకొండ పట్టణంలోని సంజయ్ కాలనీ కాలనీలో బాపూజీ ప్రాథమిక పాఠశాలలో దేప జగత్ రెడ్డి– సునీత (ఎస్జిటి) ఉద్యోగ విరమణ అభినందన సభ ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా పదవి విరమణ పొందుతున్నదేప జగత్ రెడ్డి– సునీత లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా దేవరకొండ ప్రాంతంలో దేప జగత్ రెడ్డిపనిచేసి విద్యార్థులు, గ్రామస్థుల, కాలనీల ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అన్నారు. అంకితభావంతో పనిచేసిన దేప జగత్ రెడ్డి ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేయాలన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగం విషయంలో ఎక్కడ రాజీ పడకుండా తను పదవీ విరమణ వరకు ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారని, సామాజిక చైతన్యం సోషల్ బోధన ద్వారా మాత్రమే తెలుస్తుందని ఉపాధ్యాయుని నిర్విరామ కృషికి వారి వద్ద నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండడమే అందుకు ప్రత్యక్ష ఉదాహరణ, ఉన్నత విద్యా సేవ అంటే చిట్ట చివరి క్షణం వరకు తరగతి గదిలో బోధన చేయడమే ఆ విషయంలో 100 శాతం విజయం సాధించారని సభ లోపలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన మండల విద్యాధికారులు, ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు..

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి: మంత్రి పొంగులేటికి ఫెడరేషన్ వినతి

### త్వరలో జర్నలిస్టుల సంఘాలతో భేటి ఐ సమస్యలను పరిష్కరిస్తాం: మంత్రి హామీ



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 29 : జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే.ఎఫ్) రాష్ట్ర కమిటీ రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసింది. శనివారం హైదరాబాద్ లోని సచివాలయంలోని తన చాంబర్లో టీడబ్ల్యూజేఎఫ్ ఆర్గ్కు కమిటీ కన్వీనర్ పి రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య ఉపాధ్యక్షులు పి రాధిక, గుడిక రఘు, బి.రాజశేఖర్, కార్యదర్శి ఈ చంద్రశేఖర్, హెచ్ఎయూజే అధ్యక్షులు బి అరుణ్కుమార్, నాయకులు అచ్చిన ప్రశాంత్ తదితరులు మంత్రిని కలిశారు. దాదాపు గంటపాటు జర్నలిస్టుల సమస్యంపై చర్చించారు. వెంటనే అక్రిడిటేషన్లు ఇవ్వాలనీ, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో కొత్త ఆరోగ్య కార్డులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇండ్లస్థలాల విషయంలో కొత్త విధానం తీసుకురావాలని మంత్రిని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఇండ్లస్థలాల సమస్యలతో జర్నలిస్టు సంఘాలు, సీనియర్ జర్నలిస్టుతో సమావేశం నిర్వహించి పరిష్కరించాలని అన్నారు. చనిపోయిన జర్నలిస్టులకు రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సూచించారు. మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట పనిచేసే చోట నుంచి ఇంటివరకు రవాణా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాల మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ వసతిని ప్రవేశపెట్టాలని కోరారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమటీలు ఏర్పాటు చేయాలనీ, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి అటాక్స్ కమిటీని నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన మంత్రి త్వరలో జర్నలిస్టుల సంఘాలతో సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. అంతకుముందు సమాచార శాఖ డైరెక్టర్ కిషోర్బాబు, అదనపు డైరెక్టర్ డిఎస్ జగన్ కు సైతం వినతిపత్రాలు అందజేశారు.

# సూర్య ధన్వంతరి దేవాలయములో ముడుపులు సమర్పించుటకు సర్వం సిద్ధం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 29 : శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయము నందు ప్రత్యేక పూజ ద్వార ముడుపు కట్టుకోవడానికి ఏర్పాట్లు చేయడం జరిగినది. ప్రతి ఆదివారము( సూర్య భగవాన్ ప్రీతి కరమైన రోజు) భక్తుల కోరికలు (సంతానం, ఆర్థిక సమస్యలు, ఉద్యోగం, పెండ్లి, ఆరోగ్యం, వ్యాపార అభివృద్ధి, చదువు, కోర్టు కేసులు, యే కోరిక అయిన) తీర్చు కోవడానికి, స్వామి వారి సన్నిధి లో ముడుపు కట్టుకోవచ్చు. కట్టుకొన్న తరువాత ముడుపు తల పై పెట్టుకొని దేవాలయము గర్భ గుడి చుట్టు, ఆవరణలో గల (రావి, మేడి, యాప) కల్సి ఉన్న చెట్టుకు 9 సార్లు ప్రదక్షిణ చేసి, మీ ముడుపు మేడి, రావి, యాప( మూడు చెట్లు కలయిక) ఉన్న రావి చెట్టుకు కట్టవలెను. దీనికి సంభందించిన ఎర్రటి వస్త్రం నారికేలాంజనము, ఆలయ పూజారి మీ చేత పూజ చేయించి మీకు ముడుపు యివ్వగలం. దేవాలయము వారు అన్ని సమకూర్చెదరు. ఇందుకు గాను 116/– రుసుం చెల్లించవలేను. మీ కోరికలు నేరవేరిన తరువాత వచ్చి మీరు అనుకున్న విధంగా ముడుపు చెల్లించుకోగలరు. వివరాలకు సంప్రదించండి.





# సుదర్శనలక్ష్మి అమ్మవారి రుద్ర యాగంలో పాల్గొన్న తీగల

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 29 : టీకేఆర్ విద్యాసంస్థల అధినేత మహేశ్వరం మాజీ శాసనసభ్యులు టీకేఆర్ కళాశాల చైర్మన్ తీగల కృష్ణారెడ్డి సతీమణి తీగల అరుంధతి కుమారులు తీగల హరినాథ్ రెడ్డి అనిత రెడ్డి తీగల అమర్నాథ్ రెడ్డి తులసి రెడ్డి కుమార్తె హరిత రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం లోక కళ్యాణ్ అర్థం. శ్రీ నవ చండీ సుదర్శన మహాలక్ష్మి సహిత రుద్రయాగం శ్రీ సంకల్పము. ఈ సందర్భంగా శ్రీ తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ సుదర్శన లక్ష్మి అమ్మవారి రుద్ర యాగం చేయటం వారి సేవలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని చెప్పుకొచ్చారు. కళాశాలలోని యజమాన్యం విద్యార్థులు మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరి పైన అమ్మవారి ఆశీర్వాదం ఉండాలని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మేడ్చల్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ చామకూర మల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ కార్పొరేషన్ చైర్మన్లు మల్రెడ్డి రామి రెడ్డి చల్ల నరసింహారెడ్డి మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం బడంగ్పేట్ మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి మాజీ కార్పొరేటర్లు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

## ఓయూ గెజిటెడ్ అధికారుల సంఘం నూతన అధ్యక్షులుగా బోయ కుమార్



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 29....ఉస్మానియా విశ్వవిద్యాలయం గెజిటెడ్ అధికారుల సంఘానికి నిర్వహించిన ఎన్నికల్లో నూతన అధ్యక్షులుగా బోయ. కుమార్ గెలుపొందారు. ఉపాధ్యక్షులుగా పి. లింగా రెడ్డి, సి. ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా, సయ్యద్ రియాజ్, కార్యనిర్వహక కార్యదర్శిగా,ఆర్. నర్సింహులు, సం యుక్త కార్యదర్శిగా పి. ప్రణీత, మహిళా కార్యదర్శిగారాజేష్ బాబు, కోశాధికారిగావిజయం సాధించారు. బోయ కుమార్ సుదీర్ఘ పోరాటానికి మద్దతు గా గెజిటెడ్ ఆఫీసర్ గా గెలుపొందడం పట్ల పలువురు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు.



## బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్సిహెచ్ యాదయ్య

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 29 : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని శనివారం హైదరాబాద్‌లో మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మర్యాదపూర్వకంగా కలిశారు ఈ భేటీలో మహేశ్వరం నియోజకవర్గం అమీర్‌పేట్ గ్రామం గౌడ సంఘం గురించి తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ సంస్థాగత బలోపేతం రాబోయే కార్యక్రమాల వ్యూహాలపై చర్చించారుఈ కార్యక్రమంలో అమీర్‌పేట్ గ్రామ గౌడ్ సంఘం అధ్యక్షులు బస్వా యాదయ్య గౌడ్ తాళ్ల ప్రభాకర్ గౌడ్,లోకేశ్వర్ రెడ్డి,మహేశ్వరం యూత్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బాలకృష్ణ, తదిరులు పాల్గొన్నారు

## ఓయూ ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్‌గా డా. చలమల వెంకటేశ్వర్లు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 29...ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల పొలిటికల్ సైన్సు విభాగానికి చెందిన డా. సి. యచ్. వెంకటేశ్వర్లు ఉస్మానియా యూని వర్సిటీ ఎన్ ఎస్ ఎస్ ఇంచార్జ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా నియమిస్తూ ఓయూ వీసీ ప్రొ. ప్రొ. కుమార్ నియామక పత్రము అందజేశారు. ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి వెలిగొండ నర్సింహ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

### తిరుమల శ్రీవారి సేవలో బద్దం ధనుంజయ్ గౌడ్

### పుట్టినరోజు సందర్భంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామికీ ప్రత్యేక పూజలు



ఎల్ బి నగర్( నాగోల్) వార్త మిర్రర్ ప్రతినిధి : తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించిన, తెలం గాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్, ఈ సందర్భంగా వార్త మిర్రర్ దినపత్రిక తో మాట్లాడుతూ బంధుమిత్రులు, గౌడ సామాజిక వర్గం, నాగోల్ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో వారు తలపెట్టిన ప్రతి పని విజయవంతం కావాలని, మనస్ఫూర్తిగా కోరుకున్నానని తెలిపారు

# దీక్ష దివాస్ చరిత్ర మలుపు తిప్పిన రోజు

## చావో రేవో అంటూ సమర శంఖరావం పూరించిన ఉద్యమ నేత

**దీక్ష యావత్ తెలంగాణను ఏకం చేసింది - మనకు తెలంగాణ రాష్ట్రం సకారం అయింది మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమ నేత, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ పాల్గొని వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దీక్ష దివస్ అంటేనే చరిత్ర, 29 నవంబర్ 2009 మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత కేసీఆర్ చేపట్టిన దీక్ష దివస్ తోనే చరిత్ర మలుపు తిప్పిన రోజు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం మన ఉద్యమ నేత చావో రేవో అంటూ సమర శంఖారావం పూరించిన రోజు అని తెలిపారు. ఈరోజుని మనం గుండెల్లో గుర్తించుకునేలా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు, ఈ సందర్భంగా కేసీఆర్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం తెలంగాణ ప్రజల బాధ్యత అని తెలిపారు, యావత్ తెలంగాణను ఏకం చేసిందిఢిల్లీ కోటలను బద్దలు కొట్టింది,ఆంధ్రా నాయకుల కుట్రలను తిప్పికొడుతూ దేశమే తెలంగాణ దిక్కు చూసేలా చేసింది కెసిఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష అని తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఫైళ్ల శేఖర్ రెడ్డి, డాక్టర్ గాదరి కిషోర్ కుమార్,బూడిద బిక్షమయ్య గౌడ్,గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు జనగాం పాండు ,జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, మాజీ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు సికీల మెట్ల శ్రీహరి, రాచకొండ రవీంద్ర చారి, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కొండ గిరి గౌడ్,పట్టణ అధ్యక్షులు కిరణ్,మాజీ జెడ్పీటీసీలు,మాజీ ఎంపీపీలు,మాజీ సర్పంచులు మాజీ మున్సిపల్ ఛైర్మన్లు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్, గ్రామ శాఖ అధ్యక్షులు,సింగిల్ విండో చైర్మన్ లు, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనారు.

## గాండ్ల గూడెంలో నేలరాలిన ఎర్ర మందారం

### పెండ్యాల బ్రహ్మయ్య సగర బ్రహ్మయ్య మృతి బాధాకరం

### ::: మా పార్టీకి తీరని లోటు- సిపిఎం నాయకులు



యాచారం వార్త మిర్రర్ ప్రతినిధి : యాచారం గాండ్ల గూడెం నివాసి సిపిఎం సీనియర్ నాయకులు, యాచారం మండల సిపిఎం మాజీ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య సాగర్ మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని, నిరంతరం పేద ప్రజల కోసం తపించిన బ్రహ్మయ్య మరణం చాలా బాధాకరమని, మిత్రులు, బంధువులు( హెచ్ 143) యూనియన్ నియోజకవర్గం అధ్యక్షులు సుర మౌని సత్యనారాయణ సాగర్,మొగిలి లక్ష్మణ్ సాగర్, కల్లెట్ల నర్సింగ్ సాగర్, సీనియర్ అడ్వకేట్ ఆలేటి యాదగిరి సాగర్, గొల్లూరి గణేష్ సాగర్, మొగిలి జంగయ్య సాగర్, కల్లెట్ల శివ సాగర్, కల్లెట్ల శ్రీను సాగర్, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు,



## సుదర్శన యాగంలో పాల్గొన్న శ్రీరాములు అందెల

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 29 : మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టీకేఆర్ కాలేజీలో తీగల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి శ్రీ నవగుండాత్మక, నవచండీ పూర్వక, సుదర్శన లక్ష్మీ సహిత రుద్రయాగంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి మాజీ జెడ్పీ ఛైర్ పర్సన్ తీగల అనితారెడ్డి శ్రీరాములు ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, బడంగ్ పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఎన్‌సీఎల్‌ఏటీలో వాట్సప్‌కి పాక్షిక ఊరట

న్యూఢిల్లీ: నేషనల్ కంపెనీ లా అపీలేట్ ట్రిబ్యునల్‌లో మెసేజింగ్ యాప్ వాట్సాప్‌నకు పాక్షిక ఊరట లభించింది. అడ్వర్టైజింగ్ అవసరాల కోసం మాతృ సంస్థ మెటా ప్లాట్‌ఫాంనకు అయిదేళ్ల పాటు డేటా పంచు కోరాదంటూ సీసీఐ ఇచ్చిన ఆదేశాలను ఎన్‌సీఎల్‌ఏటీ పక్కన పెట్టింది. అయితే, కంపెనీపై విధించిన రూ. 213 కోట్ల పెనాల్టీని సమర్థించింది. వైదొలిగేందుకు సరైన ఆప్షన్ ఇవ్వకుండా వాట్సాప్‌ను వాడాలంటే విస్తృతమైన డేటాను చేసుకోవాల్సి ఉంటుందంటూ యూజర్లపై ఒత్తిడి తేవడం సరి కాదని ఎన్‌సీఎల్‌ఏటీ వివరించింది. ఎన్‌సీఎల్‌ఏటీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని వాట్సప్ మాతృ సంస్థ మెటా తెలిపింది. వాట్సాప్ 2021 ప్రైవసీ పాలసీ అప్‌డేట్ వల్ల ప్రజల వ్యక్తిగత మెసేజీల గోప్యతకు ఎలాంటి భంగం వాటిల్లదని పేర్కొంది.

## జనవరి 1 నుంచి ఆ పాన్ కార్డులు చెల్లవు..!




ఆధార్‌తో లింక్ చేసుకోని పాన్ కార్డులు వచ్చే జనవరి 1 నుంచి చెల్లుబాటు కావు. అంటే తమ ఆధార్‌తో పాన్ కార్డులు లింక్ చేసుకోనివారు ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్‌ను ఫైల్ చేయలేరు. ట్యాక్స్ రిఫండ్‌ను అందుకోలేరు. అలాగే ఇతర బ్యాంకింగ్, షేర్ మార్కెట్ ట్రేడింగ్, ఇతర ఆర్థిక కార్యకలాపాల్లోనూ ఇబ్బందులు తప్పవు. ఆధార్, పాన్ కార్డులు.. రెండూ దేశంలో అత్యంత ముఖ్యమైన ధ్రువ పత్రాలు. ఒకటి దేశ పౌరుడిగా విశిష్ట గుర్తింపును తెలియజేసేదైతే మరొకటి ఆర్థిక కార్యకలాపాలకు అత్యంత కీలకమైన డాక్యుమెంట్. పన్ను ఎగవేతలను అక్రమాలను అరికట్టడానికి ఆధార్, పాన్ కార్డులను లింక్ చేసుకోవాలని ప్రభుత్వం ఎప్పుడో నిబంధన తెచ్చింది. దీనికి గడువును మాత్రం ఎప్పటికప్పుడు పెంచుతూ వస్తోంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సీబీడీటీ) 2024 అక్టోబర్ 1వ తేదీకి ముందు జారీ చేసిన పాన్ కార్డులను 2025 డిసెంబర్ 31వ తేదీ లోపు తప్పనిసరిగా ఆధార్‌తో లింక్ చేసుకోవాలని గడువు విధించింది. ఆ లోపు లింకింగ్ పూర్తి కాకపోతే అలాంటి పాన్‌కార్డులు చెల్లుబాటు కావని సీబీడీటీ గతంలో వెల్లడించింది. ఇప్పుడా గడువు సమీపిస్తోంది. ఇంకా ఈ ప్రక్రియను పూర్తి చేయనివారు వెంటనే అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది.




# ఆర్‌బీఎల్ బ్యాంక్ ఓపెన్ ఆఫర్ @ రూ. 280

**పబ్లిక్ నుంచి 26 శాతం వాటా కొనుగోలు**

**ఎమిరేట్స్ ఎన్‌బీడీ బ్యాంక్ రెడీ.. డిసెంబర్ 12 నుంచి షురూ**

న్యూఢిల్లీ: సాధారణ వాటాదారుల(పబ్లిక్) నుంచి ఎమిరేట్స్ ఎన్‌బీడీ బ్యాంక్ 26 శాతం వాటా కొనుగోలు చేయనున్నట్లు ప్రైవేట్ రంగ సంస్థ ఆర్‌బీఎల్ బ్యాంక్ తాజాగా పేర్కొంది. ఇందుకు ఓపెన్ ఆఫర్ డిసెంబర్ 12న ప్రారంభమై 26న ముగియనున్నట్లు వెల్లడించింది. క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ మార్గదర్శకాల ప్రకారం షేరుకి రూ. 280 ధరలో 26 శాతం వాటాకు సమానమైన 41,55,86,443 షేర్ల కొనుగోలుకి ఎమిరేట్స్ ఎన్‌బీడీ ఆఫర్ చేపట్టనున్నట్లు తెలియజేసింది. గత నెలలో ఆర్‌బీఎల్ బ్యాంక్‌లో 60 శాతం వాటా సొంతం చేసుకునే ప్రణాళికల్లో ఉన్నట్లు యూఏఈ బ్యాంకింగ్ దిగ్గజం ఎమిరేట్స్ ఎన్‌బీడీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందుకు రూ. 26,853 కోట్లు వెచ్చించనుంది. విలువరీత్యా ఇది దేశీ ఫైనాన్షియల్ రంగంలో అతిపెద్ద డీల్‌కాగా.. అత్యంత భారీ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిగానూ నిలవనుంది. ఇటీవల జపనీస్ దిగ్గజం ఎస్‌ఎంబీసీ మరో దేశీ ప్రైవేట్ రంగ సంస్థ యస్ బ్యాంక్‌లో 24.9 శాతం వాటా కొనుగోలు చేసిన నేపథ్యంలో ఎమిరేట్స్ డీల్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. యస్ బ్యాంక్ వాటాకు ఎస్‌ఎంబీసీ రూ. 16,333 కోట్లు ఇన్వెస్ట్ చేసిన విషయం విదితమే.